కంటోన్మెంట్‌కు బీజేపీ ఏం చేసింది..!

ఉచిత నీటి పథకాని అమలు చేసింది కేసీఆర్

- కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ..
- ఆరో వార్డులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఎన్నికల ప్రచారం

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, మే 2: కంటోన్మెంట్‌లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూసుకెళ్తుంది. బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదిత అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతున్నారు. గురువారం ఆరో వార్డు పరిధిలోని అంబేద్కర్‌నగర్, బోయిన్‌పల్లి మార్కెట్ ప్రాంతాల్లో బోర్డు మాజీ సభ్యుడు పాండుయాదవ్‌తో కలిసి అభ్యర్థి నివేదిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి నివేదిత మాట్లాడుతూ... 35 సంవత్సరాలుగా సాయన్న కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తానే సంక్షేమ పథకాలు అమలవుతాయని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కంటోన్మెంట్‌లో ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ప్రస్తుతం బీజేపీ పది సంవత్సరాలు అధికారంలో ఉండగా కంటోన్మెంట్ ప్రాంతానికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పభుత్వం ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణు, నర్సింహ, జయరాం, మహేష్, మల్లేష్, జగదీష్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీష్

కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జి. నివేదిత గెలుపు ఖాయమని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు రావుల సతీష్ అన్నారు. గురువారం ఐదో వార్డులో శ్రీపూరి కాలనీ, ఆర్ అండ్‌డీ కాలనీ, గృహలక్ష్మి కాలనీ, ప్రియ కాలనీ తదితర ప్రాంతాల్లో కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలనుకోరారు. మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, గిరి, సురేందర్, నాగరాజు, నరేష్, శేఖర్, నవీన్, మన్యం జిత్తేస్, శాంతి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.


కంటోన్మెంట్‌లోని అన్నానగర్‌లో కూరగాయల వద్ద ఓటు అభ్యర్థిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత


స్థానిక ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్న నివేదిత

ఆరో వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితను శాలువాతో సత్కరిస్తున్న స్థానిక మహిళ, పాల్గొన్న బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్

అంబేద్కర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి జి. నివేదిత

కంటోన్మెంట్‌లోని అన్నానగర్‌లో కరపత్రం అందజేసి ఓటును అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

అవా..నీ ఓటు సాయన్న కూతురు నివేదితకే..

ఐదో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి జి. నివేదితకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావుల సతీష్, బీఆర్ఎస్ నాయకులు

అన్నానగర్‌లో బలగంతో ప్రచారం చేస్తున్న నివేదిత

వైఎంసీఏలో కొనసాగుతున్న..

సమ్మర్ క్యాంప్‌లు

మారేడ్‌పల్లి, మే 2: సికింద్రాబాద్ వైఎంసీఏలో సమ్మర్ క్యాంప్‌లు కొనసాగుతున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ వైఎంసీఏ అధ్యక్షుడు జయకర్ డేనియల్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గత నెల 29 నుంచి ప్రారంభమైన ఈ సమ్మర్ క్యాంప్‌లు మే 25వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో బాస్కెట్ బాల్, కరాటే, కుంగ్ఫూ, యోగా, టేబుల్ టెన్నిస్, స్పోకెన్ ఇంగ్లిష్, అబాకస్, డ్రాయింగ్ , పెయింటింగ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కీ బోర్డు, గిటార్, వయోలిన్, ఫోక్ డ్యాన్స్, జిమ్నాస్టిక్, బాడీ ఫిట్నెస్, హిప్ ఆఫ్ వెస్టన్ డ్యాన్స్, షటిల్ బ్యాడ్మింటెన్, భరత నాట్యం, తైక్వాండో, చెస్, ఫ్యాషన్ మోడలింగ్, స్కేటింగ్ మొత్తం 25 అంశాల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ శిక్షణ ఉంటుందని ఈ నెల 25న ముగింపు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ సమ్మర్ క్యాంప్‌లో చేర్పించి వారికి అభిరుచి ఉన్న రంగంలో మరింత రాణించేలా చూడాలని కోరారు.

కాంగ్రెస్ గూటికి కట్టెల శ్రీనివాస్‌యాదవ్

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కట్టెల శ్రీనివాస్

బేగంపేట్, మే 2: గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కట్టెల శ్రీనివాస్‌యాదవ్ గురువారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. పార్టీలో కట్టెల శ్రీనివాస్‌యాదవ్‌కు సముచిత స్థానం కల్పిస్తానని తెలిపారు. 1994 నుంచి కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేశానని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వలనే తనకు ఉద్యమ కారుడిగా మంచి గుర్తింపు వచ్చింది వాస్తవమన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు చెప్పారు.

ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి

గాంధీ దవాఖానలో ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రాజారావు

బన్సీలాల్‌పేట్, మే 2 : ఐసీయూ, క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్లు, పోస్ట్ ఆపరేటివ్ వార్డుల వద్ద ఇన్‌ఫెక్షన్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు అన్నారు. గురువారం జరిగిన హాస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ సమావేశంలో అన్ని విభాగాల హెచ్‌ఓడీలు, నర్సింగ్ ఆఫీసర్లు ఇతర సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్‌ఫెక్షన్ నియంత్రణలో ఉంటే రోగికి యాంటి బయోటిక్స్ ఇచ్చే అవసరం ఉండదన్నారు. దాని వలన రోగి త్వరగా కోలుకుంటారన్నారు. సిబ్బంది కూడా తగిన ఐసీయూ, క్యాజువాలిటీ, ఆపరేషన్ థియేటర్‌లలో పనిచేసే వైద్యులు, నర్సులు, సిబ్బంది కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

డిప్యూటీ సూపరింటెండెంట్‌లు డాక్టర్ వినయ్‌శేఖర్, డాక్టర్ శ్రీహరి, ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, పలువురు హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

పద్మారావుకు మద్దతు: బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు తమ మద్దతు తెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు రమేష్ మాదిగ అన్నారు.గురువారం రాత్రి సికింద్రాబాద్ టకారాబస్తీలోని పద్మారావు నివాసానికి ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి వచ్చి తమ మద్దతు ప్రకటించారు.ఈకార్యక్రమంలో నాయకులు కృష్ణారావుమాదిగ,గణేశ్‌మాదిగ,నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. – సికింద్రాబాద్,మే 2

మధ్యాహ్న మిత భోజనాలు.

ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీ శ్రీనివాసా సమాజ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవి మధ్యాహ్న ఉచిత మిత భోజన శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. దాతల చేయూతతో కొనసాగుతున్న ఈ శిబిరంలో ప్రతి రోజూ దాదాపు 350 మందికి పైగా మధ్యాహ్న భోజనాలు స్వీకరిస్తున్నారు. ట్రస్ట్ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి నేతృత్వంలో జరుగుతున్న ఈ శిబిరంలో వయోధిక పౌరులు తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అమీర్‌పేట్, మే 2

విద్యుత్ స్తంభానికి మంటలు

అమీర్‌పేట్, మే 2 : కేబుల్ ఆపరేటర్ల నిర్లక్ష్య వైఖరి విద్యుత్ ప్రమాదాలకు దారి తీస్తున్నాయి. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో సనత్‌నగర్ సుభాష్‌నగర్‌లో చోటు చేసుకుంది. సుభాష్‌నగర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలోని స్తంభంపై లెక్కకు మించి వేళాడుతున్న కేబుల్ వైర్లతో ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న ఏఈ శేఖర్, లైన్‌మెన్ పుల్లయ్య యాదవ్‌లు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని, ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపి వేసి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం పక్కనే పార్క్ చేసి ఉంచిన బైక్ దగ్ధమైంది.

5న మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

కాచిగూడ, మే 2: ఈ నెల 5న కాచిగూడ మున్నూరుకాపు భవన్‌లో మున్నూరుకాపుల ఆత్మీ య సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మణ్ తెలిపారు. గురువారం రాత్రి కాచిగూడ మహాసభ కార్యాలయంలో వారు మా ట్లాడారు.

హోటల్ నిర్వాహకులకు మూడు రోజుల జైలు

మెహిదీపట్నం, మే 4 : రాత్రి వేళలో హోటల్ నిర్వహిస్తున్న ఏడుగురికి గురువారం కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించిందని ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మెహిదీపట్నంలోని మండీ టౌన్ హోటల్ నిర్వాహకుల అర్ధరాత్రి అనంతరం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. దీనిపై ఫిర్యాదులు రావడంతో గురువారం తెల్లవారుజామున పోలీసులు హోటల్‌పై దాడి చేసి నిర్వాహకుడితో పాటు మరో ఆరుగురిని పట్టుకున్నారు. వీరిని కోర్టులో ప్రవేశ పెట్టగా న్యాయమూర్తి మూడు రోజుల జైలు శిక్ష విధించారని ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

భోలక్‌పూర్‌లో చీరలు, దుస్తులు పంపిణీ

కవాడిగూడ, మే 2: మే డే పురస్కరించుకొని భోలక్‌పూర్ డివిజన్‌లోని కవాడిగూడ ప్రధాన రహదారిలో సామాజికవేత్తలు శ్రీశైలంయాదవ్, కరాటే శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పేదలకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘపాక వెంకట్, యూత్ అధ్యక్షుడు శివ, ఉపాధ్యక్షుడు రఘు పాల్గొన్నారు.

అమలు చేయని ఆరు గ్యారెంటీలు

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా రాంగోపాల్‌పేట్‌లో ఎన్నికల ప్రచారం

బేగంపేట్/అమీర్‌పేట్/సికింద్రాబాద్, మే 2: బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ ఓటర్లను కోరారు. గురువారం రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని ఖండోజి బజార్,జనరల్ బజార్, కటికబస్తీ, ఆషిర్‌ఖాన, పాన్ బజార్ లాలాగుడి ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థిగా పోటి చేస్తున్న పద్మారావు స్థానికంగా అందరికీ అందుబాటులో ఉంటారని అభివృద్ధి పనులు సులువుగా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధ్యం కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్

ఓట్లు రాబట్టుకోవడమే లక్ష్యంగా సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి తెలిపారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో డివిజన్‌లోని గురుద్వారా, శివబాగ్, డీకే రోడ్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో శేషుకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఆదరణ ఏమాత్రం చెక్కు చెదరలేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తున్న సందర్భాల్లో వారి నుండి పూర్తి సానుకూల స్పందన వస్తోందన్నారు.

సికింద్రాబాద్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం

సికింద్రాబాద్‌లో గులాబీ జెండాను ఎగుర వేస్తామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు.గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు.


సికింద్రాబాద్ లోని బిషప్ హౌస్‌లో కార్డినల్, బిషప్ పూల ఆంథోనీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు


సీతాఫల్‌మండిలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హేమ తదితరులు

పజ్జన్న పాదయాత్ర నేడు..

అమీర్‌పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి శుక్రవారం నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని శేషుకుమారి పార్టీ శ్రేణులకు సూచించారు. ఇందుకు సంబంధించి నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ కైవశం చేసుకుంటుందని, ఇందుకు పార్టీ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి తమ వంతు బాధ్యతలను నిర్వర్తించాలన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా రామస్వామి కాంపౌండ్ బస్తీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు –బన్సీలాల్‌పేట్

హమాలీబస్తీలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, వెంకటేశన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు – బన్సీలాల్‌పేట్

అమీర్‌పేట్‌లో పజన్నకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి , పార్టీ నాయకులు తదితరులు –అమీర్‌పేట్

సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా పార్టీ సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగ్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.


రాంగోపాల్‌పేట్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు